ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 202 బుధవారం 30-07-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## బనకచర్ల ప్రాజెక్ట్ నిలిపేయాల్సిందే..

### మళ్లీ క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేద్దాం



హైదరాబాద్ జులై 29
ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా రేవంత్ ప్రభుత్వంపై పోరాడాలని గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. గులాబీ నేతలతో ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఇవాళ(మంగళవారం, జులై 29) కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ మేరకు కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం, వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం రాజీలేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సి ఉందేనని గులాబీ బాస్ ఆదేశించారు. అందుకు బీఆర్ఎస్ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని కేసీఆర్ మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమం కాపాడటం... వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ తరఫున క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ మీద ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు తన్నీరు హరీష్‌రావు, జి. జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్ గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# జాతీయ భద్రతపై పరిహాసమా..

## విపక్షాలపై మోదీ ఫైర్..



న్యూఢిల్లీ: దేశ భద్రతపై రాజకీయాలు తగదని, స్వప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేసే నేతలు వార్తల్లో ప్రముఖంగా ఉండొచ్చేమో కానీ ప్రజల మనస్సులు గెలవలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. యావద్దేశం కేంద్రానికి సపోర్ట్ చేస్తే 'సాహెబ్' వచ్చి తమ ప్రయత్నాలను సభలో పరిహాసం చేస్తున్నారని పరోక్షంగా కాంగ్రెస్ అగ్రనేత తీరుపై విమర్శలు గుప్పించారు మోదీ. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రపంచ మద్దతు దొరికింది కానీ, కాంగ్రెస్ మద్దతు దొరకలేదని, తనను విమర్శించడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం సైన్యాన్ని తక్కువ చేసి మాట్లాడారని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై దేశమంతా నవ్వుకుంటోందని మోదీ విసుర్లు విసిరారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనకేసుకురావడం దురదృష్టకరమని ఆరోపించారు. పాక్‌కు పైలట్ అభినందన్ చిక్కినప్పుడు కూడా ఇలాగే మాట్లాడారని, కానీ ఆయన సురక్షితంగా భారత్ తెచ్చామని చెప్పారు. తాను ఎప్పుడూ ప్రజాపక్షమేనని, ప్రజల మనోభావాలు, వారు తనపై ఉంచిన నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని చెప్పారు. మన సాయుధ బలగాలు కేవలం 22 నిమిషాల్లోనే ఆపరేషన్ లో కీలకమైన దాడులు పూర్తి చేశాయని, 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని మోదీ చెప్పడంతో అధికార సభ్యులు బల్లలు చరుస్తూ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. పహల్గాం దాడి తర్వాత భారత్ గట్టిగా స్పందిస్తుందని పాక్ ఆలోచన చేసిందని, ఆ పని తాము చేసి చూపించామని ప్రధాని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్స్‌కు నిద్ర దూరమైందని చెప్పారు.

**అణు హెచ్చరికలకు బెదరలేదు**
పాక్ అణు హెచ్చరికలకు బెదరలేదని, అదంతా అబద్ధమని తాము నిరూపించామని మోదీ చెప్పారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్ కు భారత్ లొంగే ప్రసక్తే లేదన్నారు. పాక్‌కు ఏళ్ల తరబడి గుర్తుండే పాఠం భారత సైన్యం ఇచ్చిందని చెప్పారు. త్రివిధ దళాల సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, మేడిన్ ఇండియా డ్రోన్లు, మిసైళ్లు పాక్‌ను చీల్చిచెండాడాయని అన్నారు. ఉగ్రవాద ప్రభుత్వాన్ని, ఉగ్రనేతలను తాము వేర్వేరుగా చూడమని చెప్పారు. పాక్ ఉగ్రవాదంపై తీసుకున్న చర్యలకు గానూ 193 దేశాల్లో కేవలం 3 దేశాలే పాక్‌ను సమర్థించాయని మోదీ వివరించారు. దాడి ఆపండని పాక్ గగ్గోలు పెట్టి వేడుకుందని, పాక్ డీజీఎంవో ఫోన్ చేసి వేడుకున్నారని తెలిపారు. పాక్ మళ్లీ దాడి చేసే సాహసం చేస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని మోదీ హెచ్చరించారు.

**పాక్ ఎజెండా దిగుమతి**
పాక్ కోసం కాంగ్రెస్ దిగజారిపోతోందని మోదీ తన ప్రసంగంలో తప్పుపట్టారు. పాక్ ఎజెండాను కాంగ్రెస్ దిగుమతి చేసుకున్నట్టు ఉందన్నారు. కాంగ్రెస్, ఆ పార్టీ మిత్రపక్షాలు పాక్ అధికార ప్రతినిధులుగా మారాయన్నారు. సైన్యం విజయవంతంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపితే రుజువులు చూపించాలని అడుగుతోందని, అదేమంత పెద్ద విషయం కాదని అంటోందని మండిపడ్డారు. సాక్ష్యాలకేమీ కొదవలేదని, అంతా కళ్లముందే ఉందని మోదీ సుస్పష్టం చేశారు.

**నెహ్రూ అలా చేశారు**
దేశ భద్రతపై కాంగ్రెస్‌ది ఎప్పుడూ రాజీ ధోరణేనని అన్నారు ప్రధాని మోదీ. తాము పాక్‌కు ఇచ్చిన 'మోస్ట్ ఫేవర్డ్ నేషన్'ను రద్దు చేశామని, అట్టారి మూసేశామని, సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశామని చెప్పారు. నదీ జలాల పరిష్కార బాధ్యతను నెహ్రూ వరల్డ్ బ్యాంకుకు అప్పగించారని.. నది మనది–నీళ్లు మనది–పెత్తనం మాత్రం వాళ్లదని ఆక్షేపణ తెలిపారు. 80 శాతం నీళ్లు పాక్‌కు అప్పగించారని చెబుతూ.. ఇదేం తెలివి ఇదేం దౌత్యనీతి అని ప్రధాని నిలదీశారు.

## పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్

### సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు




హైదరాబాద్: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం చేశారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని.. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

## సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు భేటీ

**సింగపూర్, జులై 29:** సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో సింగపూర్ పెట్టుబడులు, వ్యాపార అభివృద్ధి అవకాశాలపై ఈ భేటీలో వీరిద్దరూ విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు, ముఖ్యంగా డిజిటల్, గ్రీన్ ఎనర్జీ రంగాలకు ఉన్న అపారమైన అవకాశాలను సింగపూర్ అధ్యక్షుడికి వివరించారు చంద్రబాబు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల సానుకూల వాతావరణం, నూతన పారిశ్రామిక విధానాలను తెలిపారు. ఏపీలో సింగపూర్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇరు ప్రాంతాలు లబ్ధి పొందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం ఏపీతో గత భాగస్వామ్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో పరస్పర సహకారాన్ని అందించేందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ భేటీ ద్వారా ఏపీ, సింగపూర్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

**పలు కంపెనీల సీఈవోలతో సీఎం భేటీ..**
ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖపట్నంలో అందుకు అవసరమైన ఎకో సిస్టమ్ సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగపూర్ పర్యటనలో భాగంగా మంగళవారం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో చంద్రబాబు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ఈ సందర్భంగా వారికి వివరించారు. త్వరలో గూగుల్ డేటా సెంటర్ సైతం విశాఖపట్నం వేదికగా ఏర్పాటు కానుందని తెలిపారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖపట్నంలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని సోదాహరణగా వివరించారు. దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతోపాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ఆ దేశ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కిపైగా పాలసీలు అమలు చేస్తున్నామన్నారు. పారిశ్రామిక విధానాలతోపాటు పెట్టుబడులకు ఉన్న అన్ని అవకాశాలను ఈ రౌండ్ టేబుల్ సమావేశం వేదికగా వారికి సీఎం చంద్రబాబు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై.. తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు.



**లాజిస్టిక్ కారిడార్‌గా కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం: సీఎం చంద్రబాబు**
ఈ పర్యటనలో భాగంగా స్థానిక జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ తీర ప్రాంతంలోని కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను కలుపుతూ పారిశ్రామిక – లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పోర్టులను అనుసంధానం చేయడంతోపాటు వీటికి సమీపంలో ప్రపంచ శ్రేణి చమురు రిఫైనరీ ఏర్పాటు కానుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్‌ను సీఎం చంద్రబాబుతోపాటు మంత్రుల బృందం సందర్శించింది.

## పాకిస్థాన్‌కు భారత్ 30 నిమిషాల్లోనే లొంగిపోయిందా?

### రాహుల్ గాంధీ..



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని లోక్‌సభ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనపై లోక్‌సభలో రెండో రోజైన మంగళవారం నాడు జరిగిన ప్రత్యేక చర్చలో రాహుల్ మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ మండిపడ్డారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు. 'మీకూ, సాయుధ బలగాలకూ అండగా నిలుస్తామని ప్రభుత్వానికి మేము చెప్పాం. ఆపరేషన్ ప్రారంభం కావడానికి ముందు కూడా ఇదే మాట చెప్పాం. మేమంతా ఈ విషయంలో గట్టిగా నిలబడ్డామని తెలియజేశాం' అని రాహుల్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన పాకిస్థాన్ పనేనని, పాక్ దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ఖండించారని రాహుల్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ ఏకతాటిపై నిలిచారని చెప్పుకొచ్చారు. పహల్గాం దాడి బాధితులను తాము స్వయంగా కలిశామని చెప్పారు. త్రివిధ దళాలను సమర్థవంతంగా ఉపయోగించేందుకు రాజకీయ సంకల్పం ఉండాలని, 1971 యుద్ధంలో అప్పటి ప్రభుత్వం నిర్ణయాత్మకంగా వ్యవహరించిందని, అప్పటి జనరల్ మాణిక్‌షాకు ఇందిరాగాంధీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని గుర్తు చేశారు రాహుల్ గాంధీ.

**యుద్ధం చేసే సంకల్పం లేదు**
యుద్ధం చేసే రాజకీయ సంకల్పం ఈ ప్రభుత్వానికి లేదనే విషయం రక్షణ మంత్రి చెప్పిన విషయాలు తేటతెల్లం చేస్తున్నాయని రాహుల్ విమర్శించారు. 'మీరు దాడులు చేయొద్దని పాక్‌కు చెప్పడం దేనికి సంకేతం?, పాక్‌కు భారత్ 30 నిమిషాల్లోనే లొంగిపోయింది. 20 నిమిషాల్లోనే అంతా అయిపోయింది. అరగంటలోనే కాల్పుల విరమణను ప్రతిపాదించారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో యూరియా కొరత ఎందుకొచ్చింది

### రేవంత్ ప్రభుత్వంపై టీ బీజేపీ చీఫ్ ప్రశ్నల వర్షం



**ఖమ్మం: జులై 29:**
జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు ఏబీఎన్‌తో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోం దని రామచంద్రరావు ఆరోపించారు. తెలంగా ణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటి వరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజే సిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్ 2004–2005లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవస రం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. రాజకీయాల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

# ఎరువుల నికర నిలువ, ధరల వివరాలు సూచిక బోర్డులో సరిగ్గా రాసిపెట్టాలి



**తొలి సమయం వనపర్తి జులై 29**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపాలిటీలోని సంకల్ప్, మన గ్రోమోర్ ఎరువుల దుకాణాలను, మదనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ దుకాణం బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. అంతేకాకుండా ఆన్లైన్ పి.ఓ.ఎస్ పోర్టల్ లో నిక్షిప్తం అయివున్న ఎరువుల నిలువులను పరిశీలించారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని, అవసరానికి మించి ఎరువులు ఇచ్చి లేదా కృత్రిమ కొరత సృష్టిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. డి. ఎ పి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమ్మిన ప్రతి ఎరువు బస్తా పూర్తి వివరాలు రికార్డులో నిక్షిప్తం చేయాలని, అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఎ.డి. ఎ దామోదర్ ను ఆదేశించారు. అంతకుముందు మదనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్, జిల్లా వైద్య అధికారి అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల నిల్వలు, ఈ.డి.డి రిజిస్టరు ను పరిశీలించారు. గర్భిణుల ఎ. ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించి సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా వంటివి పాజిటివ్ రిపోర్టు వస్తె ఎలిజా పరీక్షలకు టి హబ్ కు రక్త నమూనా పంపించాలని ఆదేశించారు. పాము, కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మదనపూర్ తహసిల్దార్, వ్యవసాయ శాఖ ఎ.డి. ఎ దామోదర్, మండల వ్యవసాయ అధికారి జాస్మిన్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యారంగా అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేయాలి

**- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్**



**తొలి సమయం వనపర్తి జులై 29**

– రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయారని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహయ కారదర్శి కిరణ్ విమర్శించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గడచిన 18 నెలలో ఎక్కడ కూడా గురుకులాలకు, జూనియర్ కళాశాలలకు, సంక్షేమ హాస్టళ్ళ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయలేదన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యా శాఖను పెట్టుకుని నిధులు కేటాయించకపోతే విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త యూనివర్సిటీల పేరుతో వందల కోట్లు తమ ఆదాయాన్ని పెంచు కోవడం కోసం ఏర్పాటు చేయడం తప్ప ఎలాంటి ఉపయోగం లేదన్నారు .వందల కోట్లు పెట్టి అందాల పోటీలను పెట్టిన ముఖ్య మంత్రి విద్యారంగ అభివృద్ధికి బడ్జెట్ లేవనడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రులలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే కనీసం అనగారిన విద్యార్థులను పరామర్శించడానికి తనకి సమయం లేదన్నారు.పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు ఆంజనేయులు,రాజ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన సొంత ఇంటి కల

**ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం - లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేయనున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి - స్థలం: ఏదుల మండలం చీర్కప**



**తొలి సమయం వనపర్తి జులై 29**

ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందిలిఏదుల మండలం చీర్కపల్లి గ్రామం అనుసంధాన గాంధీ నగర్ కు చెందిన దేవరి రేణుక భర్తఎల్ల స్వామి ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తయిన సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమం చేపట్టారుఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రలు అందించి సత్కరించనున్నారు కావున ఇట్టి కార్యక్రమానికి ఏదుల, రేవల్లి, గోపాల్పేట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ పెద్దలు, పార్టీ శ్రేణులు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, పిసిసి సభ్యులుఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి

# స్టేషన్ బస్తీ ఎరుకల వాడపై నిర్లక్ష్యం వీడాలి

**- ఇందిరమ్మ ఇళ్లకు నోచుకోని బస్తీ**

**- స్టేషన్ బస్తీ ప్రాంతాన్ని జీవో నంబర్ 76ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి**

–సిపిఎం



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 29.**

స్టేషన్ బస్తి 19,20 వార్డుల్లో ఉన్న ఎరుకలవాడని సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ఏరియా వాసులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా వర్షాకాలంలో బుగ్గ వాగు వరద నీటితో పాటు, 24 ఏరియా సింగరేణి క్వార్టర్స్ నుండి వచ్చే మురుగునీరు ,ఈ రెండు కాలువలు కలిసే చోట వరద ఉధృతి ఏర్పడి ఇళ్లలోకి వరద నీరు వస్తుందని ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని ఎన్నికల అప్పుడు హామీలు ఇస్తున్నారు తప్ప అమలు కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్ వేశారు గాని నీటిని విడుదల చేయడం లేదని వెంటనే నీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వే భూభాగంలో ఉన్నదనే నెపంతో ఇందిర మ్మఇళ్లను కూడా మంజూరు చేయడం లేదని గతంలో ఈ భూభాగంలోనే ఇందిరమ్మ ఇల్లు ఇతర ప్రభుత్వ గృహాలను ఇవ్వడం జరిగిందని దీనిని అధికారులు ప్రజాప్రతినిధులు గుర్తించుకోవాలని అన్నారు. ఈ వాడకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకి పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మన్నెం మోహన్ రావు, కొడెంబోస్, వాసం రాము శాఖ కార్యదర్శి మాధవి, వజ్జా సురేష్, బాలరాజు, కాంతమ్మ, ఉప్పలమ్మ, సావిత్రి, అంజయ్య, ముత్తయ్య, సంపత్, బాబు, వెంకన్న, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# AICC జనరల్ సెక్రటరీ కిరణ్ ముగబసవని శాలువాతో సన్మానం చేసిన గడ్డం వినోద్



**తొలి సమయం పెబ్బేరు జూలై 29**

రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ విభాగం ఇంచార్జి వనపర్తి జిల్లాకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాజేంద్రప్రసాద్ యాదవ్, కోట్ల రవి, కదిరే రాములు, జానకిరాములు, రాంపురం సహదేవుడు, నరహరి, రోహిత్, రాగి అక్షయ్, ఇర్ఫాన్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పకె.జి.బివి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను ఆకస్మికంగా తనిఖీ

**విద్యార్థులతో ప్రత్యేక్షంగా మాట్లాడి ప్రతిబా, పాఠవాల పై లోతైన పరిశీలన**

**పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తియ్యాలి**

**నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు**

**వేడి వేడి గా పరిశుభ్రమైన భోజనాన్ని ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్, జూలై.29**

మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని కె.జి.బి.వి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె.జి.బి.వి లోని విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాద్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి తగిన శ్రద్ధతో చదువు నేర్పించాలని అన్నారు.విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా పాటవాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాద్యాయులు సిలబస్ ను షెడ్యుల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల యొక్క పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు. వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో వంట వండిపెట్టాలని, కుళ్ళిన పదార్థాలు ఉంటె అట్టి వాటిని తీసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.అనంతరం ఇందిరానగర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను, అంగన్ వాడీ సెంటర్ ను తనిఖీ చేసి విద్యార్థుల బోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులకు వేడి వేడి గా రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలు, వసతుల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సంఖ్య, వసతులు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. డా. రవీందర్ రెడ్డి, కె.జి.బి.వి ప్రిన్సిపాల్, అంగన్ వాడీ టీచర్ తదితరులు ఉన్నారు

# ఇల్లందు సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి ఇల్లందు మండల కమిటీ అధ్యక్షుడు పుట్టా ఉపేందర్ యాదవ్




**తొలి సమయం, ఇల్లందు.జూలై, 29.**

ఇల్లందు పోలీస్ స్టేషన్లో నూతనంగా, సీఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తాటిపాముల సురేష్ సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, బొకే ను అందజేసిన టిడిపి ఇల్లందు మండల కమిటీ, ఇల్లందు టిడిపి మండలం అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్, క్లింట్ రోచ్ నూతలపాటి వెంకటేశ్వర్లు, తొలెం వెంకటస్వామి, గుళ్ళ మొగిలి ఉన్నం భాస్కర్ తదితరులు సిఐ గారిని ఘనంగా సన్మానించారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి

**బయ్యారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**క్షేత్రస్థాయిలో వైద్య క్యాంపులు నిర్వహించాలి - నిత్యం ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి**

**సరిపడా మందుల నిల్వలు ఉండాలి - సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి**



**తొలి సమయం, మహబూబాబాద్ జులై 29:** రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్ బయ్యారం మండలం ప్రాథమిక ఆరోగ్య కే ంద్రాన్ని అతనికి చేశారు, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడా ఈ సందర్భంగా అనేక సూచనలు ఇచ్చార ు.తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) లితెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి( ఐఏఎస్,) సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు సీజనల్ వ్యాధుల నియంత్రణ రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా.. మంగళ వారం ప్రత్యేక అధికారి బయ్యారం పి. హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి. హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. హాస్పిటల్ కు అధికంగా పేషెంట్ లు వస్తున్నందున సిబ్బందిహాస్పిటల్ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. బయ్యారం పి. హెచ్.సి కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని...ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదే శాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నెట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు. ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని.. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని. .. మందుల నిల్వలు సరిపడా పెట్టుకో వాలని.. పాట శాలలు, సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుధ్యం విషయంలో అధి కారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని... దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించా లన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో నీరు నిల్వ పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో వృధా నీరు అరికట్టాలని, నీరు నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్ చేపించాలని అన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా ను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా నిలిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. అ నంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారన్నారు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి.. పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు... గ్రామాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు దోమల వ్యాప్తిని నివారించేందుకు , మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ... గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులపై ప్రత్యేక కార్యచరణతో అధికారులు పనిచేస్తున్నారని అదేవిధంగా వర్షా కాలం అనంతరం వచ్చే వ్యాదులపై కూడా అధికారులు ద్రుష్టి పెట్టి పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.,**

**మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**బాలలకు విద్యతోనే బంగారు భవిష్యత్తు**

**పిల్లల అక్రమ రవాణా, మహిళా వేధింపులు, బాల్య వివాహాలు, నిరోధించాలి.**

**సమన్వయం,సమిష్టి కృషితో మానవ అక్రమ రవాణా నిర్మూలిద్దాం**

**10తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన సన్మానించిన ఎస్పీ**

**మానవ అక్రమ రవాణా పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ**




**తొలి సమయం వనపర్తి జులై 29** జిల్లాలో అన్ని శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన రూరల్ డెలప్మెంట్ సోసైటీ స్వచ్ఛంద సంస్థఅన్ని ప్రభుత్వశాఖల సమిష్టి కృషితో మానవ అక్రమ రవాణ, బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., అన్నారు.వనపర్తి జులై-29: మంగళవారం రోజు సాయంత్రం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావే శభవనంలో జులై 30వ తేదీ ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం, మరియు జులై నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ సందర్భంగా యాక్సెస్ టు జస్టిస్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మహిళ శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో సఖి, భరోసా, ఆపరేషన్ ముస్కాన్, షీ టీం, లీగల్ సర్వీసెస్, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ, జిల్లా వైద్య అధికారి,జస్టిస్ జోనల్ బోర్డ్, వివిధ శాఖలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ లిరావుల గిరిధర్ ఐపీఎస్ లి ముఖ్యఅతిథిగా పాల్గొని అన్ని ప్రభుత్వశాఖల అధికారులకు, స్వచ్ఛంద సేవ సంస్థల వారికి మానవ అక్రమ రవాణాకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, అక్రమ రవాణా మరియు బాండెడ్ లేబర్ నేరాలలో ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు, దర్యాప్తు విధానం మరియు న్యాయపరమైన సేవలకోసం వివిధ అంశాలపైన అవగాహన క కల్పించారు.అనంతరం 2022 సంవత్సరంలో తల్లిదండ్రులు మరణించడంతో చదువుని మానేసి మహేష్ అనే అబ్బాయి చెత్త కాగితాలు ఏరుకుంటున్నారని సమాచారం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారికి తెలవడంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమా తామస్ మహేష్ ను పాఠశాలలో చేరిపించారు, 2025 సంవత్సరంలో పదవ తరగతి లో 480 మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచిన మహేష్ ను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించి, కేకును కట్ చేయించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలకు సాధించి పేద వారికీ సేవ చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరం మరియు మానవ హక్కుల ఉల్లంఘన ఇది వ్యక్తులను బలవంతంగా లేదా మోసం చేసి శ్రమ లేదా లైంగిక దోపిడి వంటి పనులకు వినియోగించేందుకు రవాణా చేయడానికి సూచిస్తుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ మరియు ఆర్థిక బలహీనతను ఆసరాగా చేసుకుని పేదరికం విద్యాలోపం కుటుంబ సమస్యలు ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని, ఒంటరి వారిని, డబ్బు ఆశ చూపి రవాణా చేయడం జరుగుతుందని, బలవంతంగా పని చేయించడం వ్యవసాయం కార్మిక రంగం గృహ సేవలు వ్యభిచార గృహాలలో, బిక్షాటన గొర్రెల కాపరిగా ఇటుక బట్టీల లో, హెూటళ్లలో, ఇండ్ల లో పని మనుషులుగా అనేక రకాలుగా పని చేయించుకుని తగిన వేతనం ఇవ్వకుండా వారిని నిర్బంధించి పని చేయించడం జరుగుతుందని ఇలాంటి వాటిని రాష్ట్రవ్యాప్తంగా నివారించడానికి ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ అనే స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని ఇలాంటి కేసులు మొదటిగా గుర్తించేది పోలీస్ అధికారులు కాబట్టి వీటి పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉంటే జిల్లా పరిధిలో మానవ అక్రమ రవాణా జరగకుండా అరికట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మానవ అక్రమ రవాణాను నివారించడానికి కఠినమైన చట్టాలు, పలు బిఎన్ఎస్ చట్టాలు ఉన్నాయని తెలిపారు. వాటి ద్వారా నేరస్తులను శిక్షించవచ్చని తెలిపారు. ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ మానవ అక్రమ రవాణా, బాల కార్మికులను గుర్తించే చర్యలు కొనసాగాలని అన్నారు.మానవ అక్రమ రవాణా జరిగితే ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ లైన్ 1098, డయల్ 100, 112 లకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి,డా " శ్రీనివాసులు, వనపర్తి జిల్లా డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, ఏ. హెచ్. టి.యు ఎస్సై, అంజద్, ముస్కాన్ ఎస్సై, రాము, జస్టిస్ జువనైల్ బోర్డు మెంబర్, గిరిజ, మానసిక వైద్యురాలు, పుష్పలత సఖి కోఆర్డినేటర్, కవిత, భరోసా కోఆర్డినేటర్, శిరీష, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్లు, వనజ, విజయ్, భరోసా, సఖి, ఆపరేషన్ ముస్కాన్, సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ గురుకులంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆహ్వానం




**తొలి సమయం,ఇనుగుర్తి జులై 29:** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ( బాలికల)పాఠశాల/ కళాశాల బి ఇనుగుర్తి నందు 2025-26 విద్యా సంవత్సరంనకు ఖాళీగా ఉన్న ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం సీట్లకు ఈ నెల 31 న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి. జి.జయశ్రీ గారు తెలిపారు. సి ఇ సి గ్రూపు నందు ఎస్సీ -14,ఎస్టీ -02,బీసీ -01,OC-02, మైనారిటీ -01 మొత్తం: 20 సీట్లు, H.E.C గ్రూపు నందు ఎస్సీ -16,ఎస్టీ -01,బీసీ -05,ఓసీ -02, మైనారిటీ - 01 మొత్తం -25 సీట్లు భర్తీ చేయనున్నట్లు వివరించారు. కావున అడ్మిషన్ కోరుకునే విద్యార్థినిలు ఇనుగుర్తి కళాశాల యందు తేది: 31/07/2025 నాడు ఉదయం 9 గంటలకు విద్యార్థినుల యొక్క ఎస్ ఎస్ ఎస్సి మర్బ్ మెమో, ఇన్కమ్ సర్టిఫికెట్,క్యాస్ట్ సర్టిఫికెట్,డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ మొదలైన ఒరిజినల్ సర్టిఫికెట్ లు మరియు ఒక సెట్ జిరాక్స్ తో అప్లై చేయగలరని ప్రిన్సిపల్ గారు తెలియజేశారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై సమీక్ష కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో దిశానిర్దేశం



**తొలి సమయం తొర్రూరు జులై 29** హైదరాబాద్‌లో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో పీసీసీ చీఫ్ మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సమావేశాన్ని ముఖ్యంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తాజా రాజకీయ పరిణామాలపై మరియు పార్టీ బలోపేతంపై చర్చించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ స్థాయిలో పార్టీలో సక్రమ సమన్వయం, బూత్ స్థాయి వరకు పార్టీని శక్తివంతం చేసే అంశాలపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. పార్టీని ప్రజల మధ్య మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పార్లమెంట్ ఇంచార్జ ఝాన్సి రాజేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఆమె, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో పార్టీ పరిస్థితులు, పటిష్ఠీకరణ చర్యలు, బూత్ కమిటీల వ్యవస్థ, యువజన, మహిళా నాయకుల చురుకుదనం వంటి అంశాలపై సమగ్ర అవగాహనతో చర్చలు నిర్వహించారు..ఈ సమీక్ష సమావేశంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి, కార్యదర్శులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు. సమ్మిళితంగా తీసుకుంటున్న ఈ ప్రయత్నాలు కాంగ్రెస్ పార్టీని సికింద్రాబాద్ పార్లమెంట్ లో మరింత బలంగా నిలిపేలా చేస్తున్నాయి.

## చెర్లపాలెం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ప్రారంభోత్సవం

**ప్రత్యేక పూజలు చేసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**తొలి సమయం తొర్రూర్ జులై 29** తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ప్రారంభోత్సవం పుణ్యకార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు..ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకులు, యువజన ప్రతినిధులు పెద్దఎత్తున హాజరై, తమ ఆరాధ్య దేవత ఆలయ ప్రారంభోత్సవ జరుపుకున్నారు..

# పాలకుర్తి మండల కేంద్రంలో స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తరువాత జూలై 29**

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కట్టుబడి ఉన్నారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం %-% రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించేందుకు వ్యూహ రచన చేయడమే. గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించేందుకు చేయవలసిన కార్యక్రమాలపై, మద్దతుదారుల సమీకరణపై, ప్రజలతో సంబంధాలను మెరుగుపరచడంపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ .కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు స్థానిక ఎన్నికల్లో మరో అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే మా లక్ష్యం. మీకున్న నాయకత్వ నైపుణ్యాన్ని, ప్రజలతో మమేకమయ్యే విధానాన్ని ఉపయోగించి ప్రజల్లో విశ్వాసం పెంచాలి. మహిళలు ఎన్నికలలో కీలకపాత్ర పోషించాలి. మీ క్షేత్ర స్థాయి పని పార్టీ విజయానికి మూలసాధనం. మహిళల సమస్యలను, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల మధ్య చైతన్యం తీసుకురావాలి. యువతే మార్పుకు నాంది. మీలోని ఎనర్జీని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేస్తే పార్టీ పునఃస్థాపన సాధ్యం. ప్రతి ఓటరుని వ్యక్తిగతంగా కలుసుకుని పార్టీ విధానాలను వివరించాలి..ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు బలోపేతం చేయడండోర్ టు డోర్ ప్రచారానికి కార్యాచరణ రూపకల్పనసోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడంమహిళా మరియు యువజన విభాగాలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడంఅవసరమైన రిసోర్సులు, నాయకత్వ మార్గదర్శనం అందించేందుకు పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఝాన్సి రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, మండల స్థాయిలో కాంగ్రెస్ శక్తిని గణనీయంగా పెంచిందని కార్యకర్తలు వ్యక్తం చేశారు.

# వాగ్దేవి స్కూల్ పసి హృదయాల్లో వెల్లి విరిసిన మనవీయత

**తొలి సమయం, ఇనుగుర్తి జూలై 29:**

పిల్లలు దేవుడి స్వరూపాలు అంటారు, ఓ అబాగ్యురాలైన వృద్ధురాలికి వారం రోజుల కు సరిపోను నిత్యావసర వస్తువులు అందించి మనవీయత ను చాటుకున్న సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ లో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే... తల్లిదండ్రులు పుట్టినరోజు సందర్భంగా మరియు రోజువారీగా స్కూలుకు వచ్చేటప్పుడు ఇచ్చే రూపాయి రెండు రెండు రూపాయలు అన్నిటిని కూడపెట్టి ఒక వృద్ధురాలికి వారం రోజులపాటు నిత్యవసర సరుకులు ఫ్రూట్స్ అందజేసి గ్రామ ప్రజల తో ఔరా అనిపించుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఇటువంటి ఆలోచన రావడం అభినందనీయమని అభాగ్యులకు వారికి తోచిన రీతిలో సహాయం చేయడము చాలా గొప్పనైన విషయమని పిల్లలను మనస్ఫూర్తిగా అభినందిస్తూ నేటి సమాజంలో సొంత వారిని అసహ్యించుకునేటువంటి పరిస్థితిలలో ఈ చిన్న పిల్లలకు ఇటువంటి సేవా భావం కలగడం అభాగ్యుల పట్ల, వృద్ధుల పట్ల,వికలాంగుల పట్ల మానసిక రుగ్మతలు ఉన్న వారి పట్ల చిన్నప్పటినుండే ఇటువంటి సేవా



దృక్పథాన్ని పిల్లల్లో అవలంబింప చేయాలని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎండి ఆసీనా మరియు నవ్య పాల్గొన్నారు

# దళిత, ముస్లింలు చెంచాలుగానే ఉండాలా

## స్వతంత్రంగా రాజకీయం చేయకూడదా?



**తొలి సమయం దంతాలపల్లి జూలై 29 2025:**

భారత ప్రజాస్వామ్యంలో రాజకీయ భాగస్వామ్యం అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలి. కానీ, దళిత మరియు ముస్లిం వర్గాలకు చెందిన పార్టీలు, నాయకులు ఎదుర్కొంటున్న వివక్ష, "బీ–టీమ్" అనే ముద్రను లోతుగా విశ్లేషించడం ద్వారా ఈ వ్యాసం నిజమైన పరిస్థితులను, అంతర్లీన కులోన్మాదాన్ని వెలుగులోకి తెస్తుంది.భారతదేశంలో 6 జాతీయ పార్టీలు, 58 రాష్ట్ర స్థాయి పార్టీలు, 2,763 నమోదైన పార్టీలు ఉన్నాయి. ఇవే కాకుండా స్వతంత్ర అభ్యర్థులు కూడా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. ఈ వేల పార్టీల మధ్య కేవలం కొన్ని దళిత, ముస్లిం ఆధారిత పార్టీలు మాత్రమే "బీ–టీమ్" అనే నిందను మోయడం గమనార్హం. బహుజన్ సమాజ్ పార్టీ (%దీూా%), వంచిత్ బహుజన్ ఆఘాడి (%ఎదీూా%), మరియు ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (%వీ×వీ%) వంటి పార్టీలు ఏ అగ్రకుల పార్టీతో పొత్తులో లేకుండా స్వతంత్రంగా తమ కాళ్లపై నిలబడి రాజకీయం చేస్తున్నాయి. బహుశా ఇదే వారికి "బీ–టీమ్" అనే అపవాదును తెచ్చిపెట్టిందని చెప్పాలి.దీనికి విరుద్ధంగా, భారతీయ జనతా పార్టీ (%దీజూ%)తో పొత్తులో ఉన్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) (%ౖా×(ూా%)), లోక్ జనశక్తి పార్టీ (%ూజూ%) వంటి పార్టీలను ఎవరూ "బీ–టీమ్" అనరు. అలాగే, కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న విదుతలై చిరుతైగల్ కట్చి (%ఎజఖ%), జార?ండ్ ముక్తి మోర్చా (%జీవీవీ%), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పార్టీలపై కూడా ఈ ముద్ర లేదు. ఇది మన దేశంలో పాతుకుపోయిన రాజకీయ కులోన్మాదాన్ని స్పష్టంగా సూచిస్తుంది. దళితులు, ముస్లింలు రాజకీయాల్లోకి రావడాన్ని అగ్రకుల ఆధిపత్య వర్గాలు అంగీకరి స్తాయి, కానీ అది తమ నియంత్రణలో, తమ చెప్పుచేతల్లో ఉండాలని కోరుకుంటాయి. బీజేపీనో, కాంగ్రెస్‌నో ఆశ్రయించి, వాటి మద్దతుదారుల్లా వ్యవహరించాలే తప్ప స్వతంత్రంగా ఎదగడానికి వీరు ఇష్టపడరు.ఓట్ల చీలిక – ద్వంద్వ నీతిఎన్నికల్లో ఓట్లు చీలిపోవడం అనేది భారతదేశ రాజకీయాల్లో సర్వసాధారణం. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 744 పార్టీలు పోటీ చేశాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 150 పార్టీలు పోటీ చేశాయి. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూా%) ఓట్లను కాంగ్రెస్ చీల్చింది, హర్యానాలో కాంగ్రెస్ ఓట్లను %ూూా% చీల్చింది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓట్లను బీజేపీ చీల్చింది. ఇలా వందలాది పార్టీలు తమ ప్రత్యర్థులకు ఏదో రకంగా ఇబ్బంది కలిగిస్తూనే ఉంటాయి. ఇది ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ.అయితే, ఈ ఓట్ల చీలికకు సంబంధించిన నిందలు మాత్రం కేవలం దళిత, ముస్లిం పార్టీల నాయకులపైనే వస్తాయి. ఈ పార్టీలు పోటీ చేయడం వల్లే తాము ఓడిపో యామని అగ్రకుల పార్టీలు తరచుగా ఆరోపిస్తాయి. దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం ఏమిటంటే, ఆ దళిత, ముస్లిం పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయ కూడదని నేరుగా చెప్పడం. మన దేశ సామాజిక వ్యవస్థ ప్రకారం, రాజకీయాలు చేయాల్సింది అగ్రకులాలే, ఆస్తులు సంపాదించాల్సింది వారే, బంగ్లాల్లో ఉండాల్సింది వారే, పెత్తనం చేయాల్సింది వారే. అగ్రకులాలు చెప్పిందే నిజం, వారికి నచ్చనివారు దేశద్రోహులు అనే తప్పుడు భావనలు సమాజంలో లోతుగా పాతుకుపోయాయి.స్వీయ విద్వేషం, నిరంతర వివక్షబాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ "బీ–టీమ్" సిద్ధాంతాన్ని బహుజన సమాజంలోని చాలా మంది ప్రజలు ఇంకా నమ్ముతున్నారు. స్వయంగా ముస్లింలే ఒవైసీని విమర్శిస్తారు, దళితులే మాయావతిని "బీ–టీమ్" అంటారు. ఒకవైపు తమ నాయకులను విమర్శి స్తూనే, మరోవైపు నరేంద్ర మోదీకో లేదా రాహుల్ గాంధీకో మద్దతు ఇవ్వడం విచిత్రం.దళితుడు గుర్రం ఎక్కితే కొట్టి చంపే సమాజం, అదే దళితుడు అధికార గద్దె ఎక్కితే ఓర్చుకుంటుందా? దళితుడు సర్పంచ్ పదవిలో ఉన్నా ఓర్వలేని సమాజం, దేశ రాజకీయాల్లో ఉంటే ఊరుకుంటుందా? అగ్రకులాలకు సవాల్ విసిరితే భరిస్తుందా? ఈ ప్రశ్నలు లోతైన సామాజిక వాస్తవాలను తెలియజేస్తాయి.దళితులను, ముస్లిం లను కొడుతున్నారు, చంపుతున్నారని గుండెలు బాదుకునేవారు కూడా బీఎస్పీ, ఎంఐఎం పార్టీలపై "బీ–టీమ్" అని చిల్లరగా వాగుతుంటారు. రాష్ట్రపతి అయినప్పటికీ ద్రౌపది ముర్ముపై బీజేపీ వాళ్లే కుల వివక్ష చూపిస్తుంటారు. కాంగ్రెస్ అధ్యక్షుడు అయినప్పటికీ మల్లికార్జున ఖర్గేను దళితుడని కాంగ్రెస్ నాయకులే చిన్నచూపు చూస్తారు. మరి మాయావతి, ఒవైసీల మీద కుల, మత వివక్ష ఉండదా? ఈ నాయకులు ఎదుర్కొంటున్న వివక్ష మరింత ఘోరమైనది .మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ మీదే నేటికీ కుల వివక్ష కొనసాగుతూనే ఉంది. అలాంటిది మాయావతి, ప్రకాష్ అంబేద్కర్, ఒవైసీలు ఎంత? కులం గురించి ఏమాత్రం ఉన్నా ఈ విషయం అర్థమవుతుంది. దళిత, ముస్లిం వర్గాల స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని అణచివేయడానికి జరిగే ఈ ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ గమనించాలి, వ్యతిరేకించాలి. కేవలం అగ్రకుల పార్టీల చెప్పుచేతల్లో ఉండకుండా, తమ సొంత రాజకీయ శక్తిని నిర్మించుకోవడమే ఈ వర్గాల భవిష్యత్తుకు కీలకం.

# హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జారె

## అత్యవసర సర్జరీ కోసం 80,000/- రూ ఎల్ఓసి మంజూరు

తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూలై 29

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ ను సందర్శించి దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన పాలడుగుల శిరోమణి కి అత్యవసర శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో ఉచిత వైద్యం పొందేలా చర్యలు చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా 80 వేల విలువైన ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం అదే ఆసుపత్రి లో ట్రీట్మెంట్ పొందుతున్న చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన కుక్కముడి కౌసల్య తిప్పనపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన అలివేలు ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందజేయాలని సంబంధిత డాక్టర్లకు




# సేవ తత్పరుడు వద్దిరాజు (రవన్న)రవిచంద్ర

**తొలి సమయం, ఇనుగుర్తి జూలై 29:**



వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యులు నిధులనుండి చిన్ననాగారం గ్రామానికి 20 లక్షలు మంజూరు చేశారు సీసీ రోడ్లకు పనులు ప్రారంభించడం చేసారుబి ఆర్ ఎస్ పార్టీ అధికారం లో లేకున్నా అభివృద్ధి కొరకై నిధులు కేటాయించిన వద్దిరాజు కిషన్ %ఢ% రవిచంద్ర మరియు మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ కవిత కు గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు కసరబోయిన విజయ్ యాదవ్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ తొర్రూర్ నూతనంగా మండల ఏర్పాటు బి ఆర్ ఎస్ ప్రభుత్వం దానికి పోలీస్ స్టేషన్, ప్రభుత్వనికి సంబందించిన అన్నివిధాలా శాఖలు ఏర్పాటు చెయ్యడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెల్ అయ్యింది అన్నారుస్థానిక నాయకులు అయినా స్పందించి వెంటనే మండల అభివృద్ధి కోసం కృషి చెయ్యాలని కోరినారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు మద్దెల సుధాకర్, చెడుపాక యాకూబ్ బైర్ కొమురయ్య వాడపల్లి కొండయ్య, బొబ్బల ముత్తయ్య, యాదగిరి లక్ష్మణ్ నాయక్ దర్గయ్య చెడపక సురేష్ యాకన్న వెంకన్న రవి శ్రీను బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పక్షాన టియు డబ్ల్యూ జే ఐజెయు

**సమాజ అభివృద్ధి దిశగా వార్తలను రాద్దాం**

**త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా హెల్త్ ఇన్సూరెన్స్**

**యూనియన్ లో భారీగా చేరికలు**

**రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు**

**తొలి సమయం పెబ్బేరు జూలై 29**

వనపర్తి : కొంతమంది వల్ల సమాజంలో జర్నలిస్టులు అంటే చులకన భావం ఉందని నిజాలను నిర్భయంగా సమాజ శ్రేయస్సు కోసం తపన పడే వారే జర్నలిస్టులని అలాంటి జర్నలిస్టుల పక్షాన టి యు డబ్ల్యూ జే ( ఐజెయు ) జాతీయ, రాష్ట్ర నాయకత్వం ముందుకు సాగుతుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఓ ప్రవేట్ కార్యాలయం వద్ద విజయక్రాంతి వనపర్తి స్టాఫర్ పి. రాము ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు, జిల్లా కోశాధికారి మన్యం ల సమక్షంలో వివిధ యూనియన్లకు చెందిన పలు పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా నుండి 30 మంది జర్నలిస్టులు టి యు డబ్ల్యూ జే ( ఐజెయు ) సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయి లో అతి పెద్ద యూనియన్ టి యు డబ్ల్యూ జే ( ఐజెయు ) అని అలాంటి యూనియన్ లో ఎంత పెద్ద ఎత్తున చేరడం సంతోషం గా ఉందన్నారు. ఈ వృత్తి లో ఎలాంటి జీత భత్యాలు రావని కానీ తమ తమ ఇతర వ్యాపారాలను చేసుకుంటూ సమాజానికి సేవ చేయాలనీ ఈ వృత్తి మీదనే ఉన్నంతంగా ఎదగాలంటే అవివేకమని అక్రమంగా వచ్చే సంపాదన ఆ పూటకు మాత్రమే ఉంటుందని నిజాయితీ గా సంపాదించుకునే పేరు సమాజం లో శాశ్వతంగా ఉంటుందన్నారు.

**త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా హెల్త్ ఇన్సూరెన్స్**

ఇటీవల వనపర్తి జిల్లా కేంద్రం లో జిల్లా మహాసభలు జరిగాయని సభ విజయవంతం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. జిల్లా మహాసభ అని ఒక్క పిలుపునిస్తే జిల్లాలోని దాదాపు 300 లకు పైగా జర్నలిస్టులు రావడం జరిగింది. కార్యక్రమం కు విచ్చేసి న వనపర్తి ఎమ్మెల్యే తమ నియోజకవర్గం పరిధిలోని పని చేసే ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్ ను త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇప్పించడం జరుగుతుందన్నారు. అదేవిదంగా పాన్ గల్, వీపన గండ్ల, చిన్నంబావి జర్నలిస్టులకు మంత్రి జూపల్లి కృష్ణా రావు, కొత్త కోట, మదనాపురం జర్నలిస్టులకు మధుసూదన్ రెడ్డి, ఆత్మకూరు, అమరచింత జర్నలిస్టులకు మంత్రి వాకిటి శ్రీహరి లతో ప్రత్యేకంగా మాట్లాడి హెల్త్ ఇన్సూరెన్స్ లతో పాటు ఇంటి స్టలం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పలు కార్పొరేషన్ నిధులను సైతం మంజూరు చేయించే దిశగా మీ అందరి కృషి తోనే ముందుకు సాగడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున చేరికలు జరగడం ఆనందంగా వుందని మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా గల ఏ జర్నలిస్టుకు ఏ సమస్య వచ్చినా వారి కుటుంబంలోని సభ్యులా ఎల్లప్పుడు అండగా ఉండడంతో పాటు పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సూరంపల్లి గోపాల్ చారి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా రాజు, నాయకులు వెంకట్ గౌడ్,రవికాంత్,వహిద్, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్, మహిపాల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాచా హా రిష్ కుమార్ ,మహేష్ సింగ్,ముంత రవి,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో ముమ్మరంగా తనిఖీలు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూలై 29**



మావోయిస్టు పార్టీ వారోత్సవాల నేపాధ్యంలో అశ్వరావుపేట మండలంలో ఎస్ ఐ యాయతి రాజు సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు భద్రాచలం, సత్తుపల్లి, రాజమండ్రి ప్రధాన రహదారుల్లో ద్విచక్ర వాహనాలు,ఆటోలు, భారీ వాహనాలను ఆపి పరిశీలించారు. బస్టాండ్ ఏరియాలో పర్యటించే అనుమానితుల బ్యాగులను తనిఖీ చేశారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.

# సిపిఐ అశ్వరావుపేట మండల సమితి


## అశ్వరావుపేట చరిత్రలో నిలిచిపోయేలా జిల్లా మహాసభలు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూలై 29**




భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సయ్యద్ సలీం ఉద్వేగపూరిత ఉపన్యాసం చేశారు. ప్రస్తుత రాజకీయ, పార్టీ పరిణా మాలను వివరిస్తూ, అశ్వరావుపేట నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను గుర్తు చేస్తూ సాగిన ఆయన ఉపన్యాసం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సయ్యద్ మియా జానీ చెన్నారెడ్డి బద్దె రాములు వంటి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి తగిన గుర్తింపు ఇవ్వాలంటూ మరియు పార్టీ విధివిధానాలను నూతన వడంబడికతో ముందుకు తీసుకువెళ్లాలని, ప్రత్యక్ష రాజకీయా లలో ప్రత్యర్థులను ఎదుర్కొనేలా తగిన వ్యూహాలను రచించాలని తద్వారా వీలైనన్ని స్థానాల్లో మన అభ్యర్థులను గెలిపించుకునే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీకి యువ నాయ కత్వం ఎంతో అవసరం అని, యువ నాయక త్వాన్ని తయారు చేసేలా అందరూ సమి ష్టిగా కృషి చేయాలని, తద్వారా సిపిఐ పార్టీ పురోభివృద్ధికి పాటుపడాలని ఆయన పూర్వ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అదేవిధంగా పార్టీ నాయక లను గుర్తు చేసుకుంటూ ఆయన ఉపన్యాసం సాగింది.ఆయన ఉద్వేగబరితంగా చేసిన ఉపన్యాసం అందరిని అబ్బురపరిచింది .ఆయన ఉపన్యాసంతో మొదలైన మహాసభలు సుమారు 700 మంది సిపిఐ నాయకులు ,ప్రతినిధులతో పార్టీ విధివిధానాలు, తీర్మానాలు, కార్యాచరణలతో కూడిన ఉపన్యాసాలతో రెండు రోజులు జులై 26 27 విజయవంతంగా పూర్తి చేసుకున్నాయి. అశ్వరావుపేట మండల పట్టణ సిపిఐ నాయకులు కార్యకర్తలు ఎంతో శ్రమపడి మహా సభలను విజయ వంతం చేయడంలో కీలకపాత్ర పోషి ంచారు. జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో అశ్వరావుపేట పట్టణాన్ని రంగ రంగ వైభవంగా ముస్తాబు చేశారు. మహాసభలు విజయవంతంగా పూర్తి కావడంతో అశ్వరావుపేట నియోజకవర్గ సిపిఐ పార్టీ శ్రేణులు సంతోషాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. సుమారు 40 సంవత్సరాల తర్వాత అశ్వరావు ేఎటలో జరిగిన ఈ జిల్లా మహాసభలు అశ్వరావుపేట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి సిపిఐ కార్యకర్తకు నాయకునికి అభిమానికి పేరుపేరునా విప్లవ ధన్యవాదాలు

# నూతన రేషన్ కార్డుల పంపిణి



**తొలి సమయం నెల్లికుదురు జూలై 29.**

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంమునిగలవీడు గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి నూతన రేషన్ కార్డులు పంపిణి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ. శ్రీ. ఏనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు సహచర మంత్రి వర్గానికి రాష్ట్ర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలేపారు.మహబూబాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు గౌ. శ్రీ. పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ లిశాసనసభ్యులు గౌ. శ్రీ. భూక్య మురళి నాయక్ గారు మరియు మహబూబాబాద్ జిల్లా %ణజజ%. అధ్యక్షులు జన్నారెడ్డి భారత్ చందర్ రెడ్డి గార్ల చొరువతో వారి ఆదేశాలనుశారంగా మునిగలవీడు గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణి చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మునిగలవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇసంపెల్లి వెంకటేష్, సీనియర్ నాయకులు నీరుడు అనంత రెడ్డి డీలర్ సుధాకర్ డీలర్ వెంకన్న మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు టీ.రాజు శ్రీరంగం శ్రీను, బైస పెద్దలింగం, బుద్దె వెంకన్న, ఇసంపెల్లి మల్లయ్య, బండ ఉపేందర్, దబ్బాట మల్లయ్య, దబ్బాట శ్రీను, ఇసంపెల్లి వంశీతరుణ్, కొమ్ము నవీన్, గిరిగాని ప్రవీణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడం కాంగ్రెస్ లక్ష్యం

**మహిళా సంఘాల్లో చేరాలి**

**వ్యాపార అవకాశాలు పెంచుకోవాలి**

**బిసంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం**

**బిఆహార భద్రత చట్టం తెచ్చింది కాంగ్రెస్**

**బిమహిళలకే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు**

**వడ్డీ లేని రుణాలు**

**కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలి**

**షబ్బీర్ అలీని ఆశీర్వదించాలి**

**జిల్లా ఇన్చార్జి మంత్రి పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**దోమకొండలో నూతన రేషన్ కార్డుల పంపిణీ మహిళా శక్తి సంబరాలు**



**కామారెడ్డి, జూలై 29.**

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చెప్పారు. దోమకొండ పెద్దమ్మ ఆలయంలో దోమకొండ బీబీపేట మండలాల కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ అపార అవకాశాలు కల్పించిందని మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి వ్యాపార అవకాశాలను అందుకుని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ బస్సులు పెట్రోల్ పంపులు క్యాంటీన్లు ఇతర అనేక వ్యాపార అవకాశాలు మహిళా సంఘాలకు అందజేస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు కోటీశ్వరులను చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యం గా అంకితభావంతో పనిచేస్తున్నామన్నారు. ఆహార భద్రత చట్టం తీసుకొచ్చి ఒక్కో మనిషికి నెలకు 6 కిలోల ఉచిత బియ్యం పథకం ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు మద్దతు నివ్వాలని కామారెడ్డిలో షబ్బీర్ అలీని ఆశీర్వదించాలని మంత్రి సీతక్క మహిళలకు పిలుపునిచ్చారు. మహిళా శక్తి తిరుగులేని శక్తి ఆదిశక్తి అని, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబమంతా ఆనందంగా ఉంటుందన్నారు. సంఘాలలో చేరి ఇందిరా సైన్యంలో ఉండాలని ఆర్థికంగా ముందుకెళ్లాలనీ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి టిఆర్ఎస్ విస్మరించిందన్నారు . రేషన్ కార్డులు ఇవ్వమంటే మాజీ మంత్రి కేటీఆర్ మహిళలను అవమానించిందని విమర్శించారు. రేషన్ కార్డుల కోసం పదేళ్లు పేదలు ఆఫీసులు ఎమ్మెల్యేల చుట్టూ తిరిగారనీ గుర్తు చేశారు. రేషన్ కార్డు ఇవ్వమంటే కేటీఆర్ రేషన్ కార్డులు ఇచ్చుకుంటూ పోతే ఏమి మిగలదని అహంకారంతో కేసీఆర్ అవహేళన చేశారని విమర్శించారు.పేదలకు ఇల్లు, నిలువ నీడ లేని అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. మూడు నెలలకు సరిపడా సన్న రేషన్ బియ్యం పంపిణీ పూర్తయిందన్నారు. మహిళా సంఘాలకు 600 బస్సులను మంజూరు చేశామని నెలకు 70 వేల రూపాయల కిరాయి ఆదాయం మహిళా సంఘాలకు వస్తుందన్నారు. మహిళలకు నాగుల పంచమి శుభాకాంక్షలు మంత్రి సీతక్క తెలిపారు. రేవంత్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నామని సంక్షేమ పథకాలు అన్ని మహిళల పేరిట మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డుల కోసం పదేళ్లు పేదలు ఆఫీసుల చుట్టూ ఎమ్మెల్యేల ఇండ్ల చుట్టూ తిరిగారని అయినా గులాబీ సర్కారు కనికరించలేదన్నారు. సంఘంలో ఉన్న మహిళ అకాల మరణం చెందితే రెండు లక్షల రుణమాఫీ, రెండు లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు సంఘంలో సభ్యత్వం, 15 ఏళ్లు వయసున్న యువతులకు సంఘాల్లో సభ్యత్వం కల్పించామని మంత్రి పేర్కొన్నారు. మహిళలందరూ సంఘాలలో చేరాలి వడ్డీ లేని రుణాలు తీసుకుని వ్యాపారలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. గత బి ఆర్ ఎస్ సర్కార్ ఇండ్ల మంజూరులో పదేళ్లు నిర్లక్ష్యం చేసిందనీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిర ఇండ్లు మంజూరు చేసాం రెండో విడత మరిన్ని మంజూరు చేసి పేదలకు గృహ వసతి నిలువ నీడ కల్పించాలని లక్ష్యంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తుందన్నారు. మహిళలకు వ్యవసాయ, వ్యవసాయతర, స్కూల్ డ్రెస్ ల కుట్టడం ఇతర అన్ని రకాల వ్యాపార అవకాశాలను కల్పిస్తున్నాం రుణాలు తీసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని మంత్రి మహిళలకు పిలుపునిచ్చారు.ఆహార భద్రత చట్టం విధానంతో దేశంలో 83 కోట్ల మందికి రేషన్ అందుతుందని తెలంగాణ రాష్ట్రంలో 35 లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ఉక్కు మహిళ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరిట ఇందిరా క్రాంతి పథకం ద్వారా అనేక మహిళా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకంలో 6 కోట్ల మంది మహిళలు ఇప్పటివరకు ప్రయాణించారన్నారు.ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు మన నెత్తి మీద కేసీఆర్ పెట్టి వెళ్లారని అయినా అప్పులు ఉన్న సంక్షేమ పథకాలు ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఆరు హామీల అమలులో నాలుగింటిని రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేసిందన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తెలిపారు.

## నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని

# విద్యాహబ్‌గా మారుస్తా...

**ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ (జూలై 29)**

గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పీఎం శ్రీ పథకం లో ఉత్తమ పాఠశాలల ఎన్నిక కాబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆధ్యాపకుల పాత్ర కృషి ఎంతో ఉంటుందని అన్నారు. ఎస్ .సి. సి విద్యార్థులు తనకు ఘన స్వాగతం పలికే సందర్భం చూస్తే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని వారిని అభినందించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని కోరారు. పాఠశాలల బలోపేతంతో పాటు ఆధ్యాపకుల కొరత కు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు.

## తెలంగాణ విద్యార్థి ప్రపంచ స్థాయిలో

# గెమ్ చేంజర్‌గా మారాలి

**– తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు**

**చాటి చెప్పాలనె సంకల్పం తో ముందుకు వెళ్ళాలి**

**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**వికారాబాద్ జిల్లా జూలై 29**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేట్ స్కూల్లో నేటి విద్యార్థులు చదువుకున్న వారు ప్రపంచంలో గేం చేంజర్ గా మారాలనే ఉద్దేశంతో అన్ని వసతులతో కూడిన స్కూళ్లను నిర్మాణం చేస్తూ చదివే విద్యార్థి భవిష్యత్తులో తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలనె సంకల్పం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లో మంగళవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, తెలంగాణ చీఫ్ విప్ మహేందర్రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలతో 2025 కోట్ల వ్యయం తో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని దూలాపూర్ గ్రామంలో రు.200 కోట్ల తో ఇంటిగ్రేట్ స్కూళ్ కు శంకుస్థాపన చేశారు. తాండూర్ నియోజకవర్గంలో 25 కోట్ల వ్యయంతో పలు గ్రామాలలో సబ్ స్టేషన్ ల ఏర్పాటులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో అన్ని కులాల ను ఏకం చేస్తూ విద్యార్థులు అందరూ ఒకే చోట చదవాలని, అది కూడా ఇంగ్లీష్ మీడియం గా ఏర్పాటుచేస్తూ,ఇంటిగ్రేటెడ్ స్కూలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇలా రాష్ట్రంలో 104 ఇంటిగ్రేటెడ్ స్కూలను నిర్మిస్తున్నట్లుగా తెలిపారు. తద్వారా తెలంగాణ విద్యార్థి ప్రపంచ స్థాయిలో గెమ్ చేంజర్ గా మారాలని , తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచస్థాయిలో భవిష్యత్తులో ఆ విద్యార్థి తీర్చాలని సంకల్పంతో స్కూలను నిర్మిస్తున్నట్లుగా తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తూ ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సబ్ స్టేషన్ లను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నట్లుగా తెలిపారు. మరొకవైపు రాష్ట్రంలో 42% రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయిందని దానిని రాష్ట్ర మంత్రులు అందరూ ఏకీభవంగా ఉన్నారని తెలిపారు దీనిపై కేంద్రానికి కూడా పంపించడం జరిగిందని త్వరలోనే రిజర్వేషన్ ఒత్తిడి పై ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. 42% శాతం రిజర్వేషన్ సభకు అని తెలియజేశారు.

## అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి**

**నాగర్ కర్నూల్ (జూలై 29)**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజలక్ష్మి అంటువ్యాధుల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారి కి పర్యవేక్షణ సిబ్బంది కి సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను, ఈ సీజన్లో ఏ సమస్యలతో వస్తున్నారని అడిగారు. తదనంతరం హాజరు పట్టికను, గర్భవతుల పరీక్షల, మందుల నిలువ, ల్యాబ్ లో నిర్వహించే పరీక్షల రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మందుల నిల్వ గదిని మరియు ల్యాబ్ ను తనిఖీ చేశారు. గ్రామాలలో క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పాఠశాలల్లో, స్వయం సహాయక బృందాల సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారికి సూచించారు. జ్వరం కేసులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ సహకారంతో దోమల పెరుగుదలను అరికట్టాలని, గ్రామాలలో నీరు నిలవకుండా చేయాలని, అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. దోమలు పెరగకుండా ప్రతి శుక్రవారం డ్రై డే(పొడి దినం) నిర్వహించాలని, గ్రామాలలో ఇతర శాఖల సహకారం తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకా అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర అసహనం..



**నేను నీకోసం ఆగాలా అంటూ సాగర్ పర్యటన రద్దు**

**ఎయిర్పోర్ట్ నుంచి వెనుదిరిగిన మంత్రి కోమటిరెడ్డి**

**నల్గొండ, జూలై, 29**

నాగార్జున సాగర్ పర్యటనకు వెళ్ళే సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పై కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన బేగంపేట విమానాశ్రయంలో చోటుచేసుకుంది.షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటల వరకే మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ బేగంపేట ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు. కాని 10 గంటల వరకు రాని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ రెడ్డి చేరుకోలేదు. దీనితో ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమను ఉదయం 9 గంటలకే ఎయిర్పోర్ట్ కు రావాలని చెప్పిన ఉత్తమ్ 10 గంటలకు ఎలా వస్తాడని ఆశనం వ్యక్తం చేస్తూ ఉత్తమ్ ఆలస్యంపై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర ఆగ్రహంతో తన పర్యటన రద్దు చేసుకున్నారు.అనంతరం బేగంపేట్ ఎయిర్పోర్ట్ నుంచే అలిగి మంత్రి కోమటిరెడ్డి వెళ్లిపోయారు.మంత్రి కోమటిరెడ్డి లేకుండానే నాగార్జునసాగర్ కు హెలికాప్టర్ లో వెళ్ళిన మంత్రులు ఉత్తమ్,అడ్లూరి లక్ష్మణ్ క్రస్ట్ గేట్లను పైకి ఎత్తి నీటిని విడుదల చేసిన సంగతి విదితమే.